నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# పెద్దపల్లి

సోమవారం 11 డిసెంబర్ 2023 | MONDAY, DECEMBER 11, 2023 | PEDDAPALLI | పేజీలు : 8 PAGES


# చికెన్ రేట్లు ధమాల్





..మధ్యపేజీలో

## అమాంతం పడిపోయిన కోడి కూర ధరలు

- ₹220 నుంచి ₹150కి తగ్గిన కిలో స్కిన్‌లెస్ చికెన్
- ₹190 నుంచి ₹120కి విత్ స్కిన్
- ₹100 లోపే కిలో కోడి ధర
- కార్తీక మాసం, కోళ్ల ఉత్పత్తి పెరగడమే కారణం!
- వినియోగదారులకు ఆనందమే అయినా పౌల్ట్రీ రైతు కుదేలు
- పెట్టుబడి కూడా చేతికి రాక అవస్థలు

చికెన్ ధరలు అమాంతం పడిపోయాయి. నిన్నా మొన్నటిదాకా కిలో చికెన్(స్కిన్‌లెస్) ధర ₹220 పలుకగా, ఇప్పుడు ఒక్కసారిగా ₹150కి తగ్గింది. అదే విత్ స్కిన్ అయితే ₹120కే దొరుకుతున్నది. ఇక లైవ్ బర్డ్ విషయానికి వస్తే గతంలో కిలో ధర రూ.130 దాకా ఉండగా, ఇప్పుడు ఏకంగా రూ.100 లోపు పలుకుతోంది. ఇది ఒక రకంగా వినియోగదారులకు ఆనందాన్నే కలిగిస్తున్నప్పటికీ తగ్గుతున్న కోళ్ల ధరలు పౌల్ట్రీ రైతును కుదేలు చేస్తోంది. లేయర్ కోళ్ల పెంపకం దారుల పరిస్థితి ఫరవా లేదనిపిస్తున్నా బాయిలర్ రైతులకు కష్టం వచ్చిపడింది. కార్తీక మాసం కావడం, కోళ్ల ఉత్పత్తి పెరుగడమే ఇందుకు కారణమని చెబుతున్నా, పరిశ్రమలోకి కార్పొరేట్ కంపెనీలు ఎంటర్‌కావడమే మరో రీజన్‌గా వినిపిస్తున్నది.

-పెద్దపల్లి, డిసెంబర్ 10 (నమస్తే తెలంగాణ)

..వివరాలు 2లో

# ప్రభుత్వ ఫలాలు ప్రజలకు అందాలి

- గ్రామాలన్నింటికీ బస్సు సౌకర్యం కల్పించాలి
- అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా
- జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్
- జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్‌లో మహాలక్ష్మి పథకం ప్రారంభం

.. 8లో



జగిత్యాల: జీరోటికెట్‌ను మహిళలకు అందిస్తున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

# విత్తనోద్ధారకుడు

- దేశీయ వరి వంగడాల ప్రేమికుడు యాదగిరి శ్రీనివాస్
- అంతరించిపోతున్న రకాల మనుగడకు నడుం
- అరుదైన వి భావితరాలకు అందించాలన్న లక్ష్యంతో విత్తనోత్పత్తి
- తన మూడెకరాల క్షేత్రమే కార్యశాల
- ఐదు నుంచి మొదలై 300 రకాలకు చేరిన సేకరణ
- ఒక్కో రకం ఐదు గుంటల చొప్పున సాగు
- పురాతన విత్తనాలకు దేశవ్యాప్తంగా భారీ డిమాండ్
- కర్ణాటక, తమిళ నాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల రైతులకు ఎగుమతి
- ఆదర్శంగా నిలుస్తున్న కమాన్‌పూర్ వ్యవసాయ ఉద్యోగి



వరి పొలంలో యాదగిరి శ్రీనివాస్

..మధ్యపేజీలో

ఆయన వృత్తి ఉద్యోగం. ప్రవృత్తి వ్యవసాయం. తండ్రి సాగు బాటే తన వృత్తి బాటగా ఎంచుకున్నాడు. వ్యవసాయ పాలిటెక్నిక్ డిప్లొమా పూర్తి చేసి, ఏఈవోగా ఉద్యోగం సాధించిన అతను, అంతటితో ఆగకుండా తనకు ఇష్టమైన ప్రకృతి వ్యవసాయంలోకి దిగి అంతరించిపోతున్న దేశవాళీ వరి వంగడాల మనుగడకు నడుంబిగించాడు. తన మూడెకరాల వ్యవసాయ క్షేత్రాన్నే కార్యశాలగా మార్చుకొని అరుదైన విత్తన రకాలను సేకరిస్తూ విత్తనోత్పత్తి చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నాడు. 'ఒక విత్తనం మనుగడలో ఉండాలంటే ప్రతి ఏటా సాగు చేయాల్సిందేనన్న' విషయాన్ని మదిలో ఉంచుకొని ఒకటి కాదు రెండు కాదు 300 రకాల దేశీ వంగడాలను విడుతలవారీగా ఒక్కో రకాన్ని ఐదు గుంటల చొప్పున పండిస్తూ పెద్దపల్లి జిల్లా మంథని పట్టణానికి చెందిన యాదగిరి శ్రీనివాస్, పురాతన విత్తనాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచాడు. శ్రీనివాస్ ఉత్పత్తి చేసిన రకాలకు దేశ వ్యాప్తంగా భారీ డిమాండ్ ఉండగా, ఆర్డర్లపై కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రైతులకు ఎగుమతి చేస్తూ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు సంపాదించాడు. ఇప్పటివరకు ఎన్నో ఉత్తమ రైతు అవార్డులు స్వీకరించి, ఆదర్శ రైతుగా పేరుపొందాడు.

- పెద్దపల్లి, డిసెంబర్ 10(నమస్తే తెలంగాణ)



# స్వశక్తి సంఘాలకు రుణాలు

- ఎన్నికల నేపథ్యంలో బ్రేక్
- పంపిణీకి అధికారుల సన్నాహాలు
- అంచనాలు రూపొందిస్తున్న బ్యాంకర్లు

స్వశక్తి సంఘాలకు రుణాల పంపిణీకి అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికలు ముగియడంతో ఈ ప్రక్రియను తిరిగి ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. బ్యాంకర్లు సైతం అంచనాలు రూపొందించే పనిలో నిమగ్నమవుతున్నారు. సర్కారు సూచనల మేరకు లక్ష్య సాధనకు చకచకా అడుగులు వేస్తున్నారు.

- కలెక్టరేట్, డిసెంబర్ 10

# వరి నార్లు పైలం!

- చలితో జాగ్రత్తలు తప్పనిసరి
- యాజమాన్య పద్ధతులు పాటించాలి
- రైతులకు కూనారం వ్యవసాయ పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్త సిద్ధి శ్రీధర్ సూచన

..మధ్యపేజీలో

## బడిబయట పిల్లల గుర్తింపు
# సర్వేకు శ్రీకారం

- నేటి నుంచి జనవరి 10 వరకు నిర్వహణ
- మార్గదర్శకాలు జారీ చేసిన విద్యాశాఖ
- వివరాలను ప్రబంధ్ పోర్టల్‌లో నిక్షిప్తం చేయాలని నిర్దేశం

..వివరాలు 2లో